# విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలకు గౌరవం

మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి రాష్ట్ర గర్వకారణంగా నిలిచారు. నీతి ఆయోగ్ (NITI Aayog) ఆధ్వర్యంలోని 'అటల్ ఇన్నోవేషన్ మిషన్' (AIM) నిర్వహించిన స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ (SIM) 2024-25లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రెండు ఏపీ ప్రభుత్వ పాఠశాలలు ఢిల్లీలో జరిగిన 77వ రిపబ్లిక్ డే వేడుకలకు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.

## విజేతలు - వారి ఆవిష్కరణలు:

1. శ్రీకాకుళం జిల్లా, ఇప్పిలి ZPHS విద్యార్థులైన ఇప్పిలి సంజన & బృందం బయాలజీ టీచర్ ఉమామహేశ్వరి సువ్వారి సహకారంతో రూపొందించిన ప్రాజెక్ట్ 'డ్యూయల్ యాక్సిస్ సోలార్ ట్రాకింగ్ ఎలక్ట్రికల్ సిస్టమ్' (సూర్యరశ్మిని అనుసరించి తిరిగే సోలార్ ప్యానెల్స్)

2. కృష్ణా జిల్లా మొవ్వ SMK ZPHS విద్యార్థులు దావు స్నేహ & కాకి సౌమ్య తమ గైడ్ టీచర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్ పర్యవేక్షణలో రూపొందించిన ప్రాజెక్టు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (A.I.) ద్వారా క్యాన్సర్ గడ్డలను ప్రాథమిక దశలోనే గుర్తించి, మహిళల ప్రాణాలు కాపాడేలా ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దారు.

## ఆవిష్కరణల్లో ఆంధ్రప్రదేశ్ హవా:

1. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండవ స్థానంలో నిలిచింది.

2. మొత్తం 5,443 పాఠశాలల నుండి 61,027 మంది విద్యార్థులు చురుగ్గా పాల్గొని 8,748 వినూత్న ఆలోచనలను అందించారు.

3. జాతీయ స్థాయిలో ఎంపిక చేసిన టాప్ 1,000 ప్రాజెక్టులలో 57 ఐడియాలు మన రాష్ట్రం నుండే ఉండటం విశేషం.

## సమగ్ర శిక్ష - UNICEF సహకారం:

రాష్ట్రంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ATL) ఎంతగానో దోహదపడుతున్నాయి. యూనిసెఫ్ (UNICEF) భాగస్వామ్యంతో ఏపీలో ఇన్నోవేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.










# అటల్ మారథాన్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కి రెండో ర్యాంకు

నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ ప్రతి ఏటా అటల్ మారథాన్ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి గానూ ఆన్ లైన్ ప్రాజెక్టు పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ర్యాంకు దక్కింది. ర్యాంకు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు శ్రీ బి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2000 ప్రాజెక్టులు సమర్పించగా వాటిల్లో 500 ఉత్తమ ప్రాజెక్టులు ర్యాంకులు వారీగా ఎంపికయ్యాయని, అందులో మన రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులు 35 ఎంపిక జాబితాలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అటల్ టింకరింగ్ లాబ్ లను ఉపయోగంలోకి తీసుకువచ్చి, టీచర్స్, విద్యార్థులకు కార్యశాలలను యునిసెఫ్, విజ్ఞాన్ ఆశ్రమం సంస్థల సహాయంతో నిర్వహిస్తున్నామని తెలియచేశారు.

## తక్కువ ఖర్చుతో సెలైన్ అలారం ప్రాజెక్టుకు రెండో ర్యాంకు

శ్రీకాకుళం జిల్లా ఇప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమర్పించిన తక్కువ ఖర్చుతో సెలైన్ అలారం (Empty Saline Reminder)ప్రాజెక్టుకు రెండో ర్యాంకు దక్కింది. ఈ ప్రాజెక్టు ఆ పాఠశాల బయాలజీ స్కూల్ అసిస్టెంట్ ఎస్.ఉమామహేశ్వరి మార్గదర్శకత్వంలో పదో తరగతి చదువుతున్న డి. నవీన్ కుమార్ బృంద నాయకునిగా, జె.ఎస్.హాసిని, హరి సింహాద్రి రూపొందించారు.

### ఈ ప్రాజెక్టు ఖర్చు తక్కువ.. లాభం ఎక్కువ

Empty Saline Reminder వినియోగం ఇదీ.. ఆసుపత్రిలో పేషెంట్లకు సెలైన్ ఎక్కిస్తున్నప్పుడు రోగి సహాయకులు గానీ, నర్స్ గానీ ఏదైనా కారణం చేత గమనించకపోతే.. రోగి శరీరం నుండి రక్తం సెలైన్ పైపులోకి వస్తుంది. ఇలా జరిగితే పేషెంట్స్ ఎక్కువ రక్తం కోల్పోతారు. ఈ సమస్య నివారించడానికి సెలైన్ 5 మి.లీ.ఇంకా మిగిలి ఉండగా అలారం ( సెలైన్ రిమైండర్ )మోగుతుంది. దీనివల్ల పేషెంట్ రక్తం నష్టం వాటిల్లకుండా కాపాడవచ్చు. ఈ ఆలోచన అన్ని ఆసుపత్రుల్లోనూ, ఇళ్ళలోనూ ఉపయోగించవచ్చు. ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఈ ప్రాజెక్టు రూపకల్పనకు అయిన ఖర్చు రూ. 280.

### కావలసిన పరికరాలు:

స్ప్రింగ్ త్రాసు, అలారం, ఎల్ ఈడీ బల్బ్, వైర్లు, స్విచ్, బాటరీ టేప్, కాపర్ వైర్.



### అటల్ మారథాన్ పోటీల్లో ఏపీ సాధించిన ర్యాంకులివే:

**2, 42, 59, 66, 114, 115, 117, 122, 129, 137, 165. 169, 196, 244, 247, 251, 261, 266, 272, 273, 287, 306, 368, 376, 392, 393, 424, 427, 436, 441, 443, 453, 457, 466, 478.**

